మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

| ఆదివారం SUNDAY 9.2.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY Supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 225 ‖ వెల (Price) రూ.8.00 |
|---|---|---|---|

ద్వాదశి

ఆదివారం, సూర్యోదయం: 6-45, సూర్యాస్తమయం: 6-15. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి రాత్రి 7-25 వరకు. నక్షత్రం: ఆరుద్ర సాయంత్రం 5-52 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 5-56 నుంచి మర్నాడు ఉదయం 7-33 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-48 నుంచి సాయంత్రం 6-14 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-42 నుంచి సాయంత్రం 5-28 వరకు. అమృతకాలం: ఉదయం 7-58 నుంచి ఉదయం 9-33 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


**బెంగళూరు మెట్రో చార్జీల మోత**



ఏకంగా 50 శాతం పెంపు.. నేటి నుంచే అమల్లోకి

కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో మరో ధరల పిడుగు

› 6

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కులగణన సర్వే పూర్తి చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం ఓ వైపు ప్రచారం చేసుకుంటుండగా అసలు ఈ సర్వే చెల్లుబాటు అవుతుందా? అని బీసీ వర్గాల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కమిషన్లు కాకుండా ప్రభుత్వం సేకరించే డాటాకు సాధికారత ఉండబోదని, కేంద్రం నిర్దేశించిన నమూనాలోనే రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో సర్వే చేస్తే ఫలితం ఉంటుందని న్యాయనిపుణులు, బీసీ మేధావులు స్పష్టం చేస్తుండగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. రిజర్వేషన్ల చట్టం వచ్చిన తర్వాతే రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని సీఎస్ శాంతికుమారికి శనివారం వినతిపత్రం ఇచ్చింది. కులగణన సర్వే తప్పుల తడకపై ఓవైపు పోరాటం చేస్తూనే మరోవైపు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం కార్యాచరణ రూపొందించేందుకు నేడు బీసీ నేతలతో బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ సమావేశం కానున్నారు.

# కులగణన చెల్లుబాటెంత?

జనాభా గణన అంశం కేంద్రానిదే


సర్వేపై రాష్ట్రాలకూ కొన్ని పరిమితులు

అందుకే అటకెక్కిన బీహార్ నివేదిక

## నిబంధనలే పాటించని రాష్ట్ర సర్కారు

**ఇష్టారీతిన ఇంటింటి సమగ్ర సర్వే**

- తప్పులతడకగా కుల గణాంకాలు
- న్యాయసమీక్షకు నిలవడం కష్టమే
- బీసీ మేధావుల్లో, నేతల్లో తీవ్ర చర్చ
- కేంద్రం ఆమోదానికిముందే కాంగ్రెస్ పరంగా రిజర్వేషన్లంటూ ప్రచారం



హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన ఇంటింటి సర్వే చెల్లుబాటు అవుతుందా? తప్పుల తడక సర్వేకు ప్రామాణికత ఎంత? న్యాయపరంగా నిలుస్తుందా? లేక బీహార్ మాదిరిగానే అటకెక్కుతుందా? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెరుగుతాయా? లేదా? ఇవీ తెలంగాణ బీసీ సమాజాన్ని తొలుస్తున్న ప్రశ్నల పరంపర. కులసంఘాల నేతలు, బీసీ మేధావులు ఈ సర్వేపై పలు అనుమానాలను వ్యక్తంచేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన విధానరహిత, లోపభూయిష్టమైన పద్ధతులతో, ఇతర న్యాయపరమైన అంశాలను బీసీ మేధావి వర్గం, సామాజికవేత్తలు ఉదహరిస్తున్నారు. సర్వే చెల్లుబాటయ్యే ప్రసక్తే లేదని ఒకవర్గం ఘంటాపథంగా చెప్తున్నది. చట్టబద్ధత కల్పించే దిశగానై ప్రభుత్వం కనీసం చిత్తశుద్ధిని కూడా చూపడం లేదని మరోవర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. వాస్తవంగా › IIవ పేజీలో



బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే చట్టం తెచ్చాకనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నేతలు మధుసూదనాచారి, గంగుల, శ్రీనివాస్‌గౌడ్, వద్దిరాజు రవిచంద్ర, స్వామిగౌడ్, పల్లె రవి, నోముల భగత్, ఆంజనేయగౌడ్ తదితరులు

## 42% కోటా చట్టం తేవాలి

- ఆ తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలుచేయాలి
- గ్రామాలవారీ కులగణన బయటపెట్టాలి
- లోపభూయిష్టంగా తాజా కులగణన
- బోగస్ సర్వేను ఎవరూ నమ్మేస్థితిలో లేరు
- మధుసూదనాచారి, ఇతర బీఆర్ఎస్ నేతలు
- సీఎస్‌కు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే చట్టం తెచ్చాకే రాష్ట్రంలో స్థా నిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఇతర బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ › IIవ పేజీలో



శనివారం సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంఘాల నేతలు

## సర్వేలో తప్పులున్నయ్!

కులగణనపై పునఃసమీక్షకు నిజనిర్ధారణ కమిటీ

- అందరూ సహకరించాలని బీసీ సంఘాలకు మంత్రి పొన్నం విజ్ఞప్తి
- లెక్కతేలేదాకా స్థానిక ఎన్నికలు వద్దు.. బీసీ సంఘాల డిమాండ్
- బాధ్యులైన అధికారుల్లేకుండానే సమావేశమా? అంటూ ఆగ్రహం
- తప్పులపై ఎవరు వివరిస్తారని నిలదీత.. కమిషన్ చైర్మన్ తీరుపై ఫైర్

హైదరాబాద్, అక్టోబర్27 (నమస్తే తెలంగాణ): 'కులగణన సర్వేలో తప్పులున్నాయ్. బీసీ సంఘాల సలహాలను, సూచనలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాం. సర్వేను పునఃసమీక్షిస్తాం. అవసరమైతే నిజనిర్ధారణ కమిటీని వేస్తాం' అంటూ బీసీ సంఘాల నేతలు, మేధావులకు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. కులగణన విషయంలో ప్రభుత్వానికి అన్నివిధాలుగా సహకరించాలని, రాజకీయం చేయవద్దంటూ మంత్రి పొన్నం విజ్ఞప్తి చేసినట్టు తెలిసింది. ఇదిలా ఉంటే కులగణనకు సంబంధించి కచ్చితమైన లెక్క తేలేంతవరకూ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించవద్దని బీసీ సంఘాల నేతలు సైతం అల్టిమేటం ఇచ్చినట్టు తెలిసింది. కులగణన సర్వే గణాంకాలపై సర్వత్రా వ్యతిరేకత, అభ్యంతరాలు, అనుమానాలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో బీసీ సంఘాలు, బీసీ మేధావులతో › 5వ పేజీలో

## నేడు బీఆర్ఎస్ బీసీ సమావేశం

- నేతలకు దిశానిర్దేశం చేయనున్న కేటీఆర్
- ఎన్నికల్లో 42% రిజర్వేషన్ల సాధనపై చర్చ
- భవిష్యత్తు కార్యాచరణపై సమాలోచనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని కాంగ్రెస్ నిర్వహించిన కులగణన సర్వే నివేదికలో తప్పుల తడకపై ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పోరుబాటకు సిద్ధమవుతున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ అమలు సాధనకు కార్యాచరణకు సిద్ధమవుతున్నది. త్వరలో ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచేందుకు సమాయత్తమవుతున్నది. ఈ దిశగా బీఆర్ఎస్ బీసీ › IIవ పేజీలో



ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న నర్సింహగౌడ్ (ఫైల్)

## మరో రియల్టర్ బలవన్మరణం

- క్రయవిక్రయాలు మందగించడంతో అప్పులు
- ఆర్థిక ఇబ్బందులతో కుటుంబంలో కలహాలు
- దిక్కుతోచని స్థితిలో నర్సింహగౌడ్ ఆత్మహత్య
- హైదరాబాద్‌లో పది రోజుల్లో రెండో ఘటన

ఆదిబట్ల, ఫిబ్రవరి 8: ఆర్థిక ఇబ్బందులతో రియల్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్న ఉదంతాన్ని మరువకముందే మరో రియల్‌ఎస్టేట్ వ్యాపారి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలో రియల్టర్ కీలుకత్తి నర్సింహాగౌడ్ అప్పులపాలై శనివారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. హైదరాబాద్‌లో పదిరోజుల వ్యవధిలో ఇది రెండో ఘటన. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని, క్రయవిక్రయాలు లేక అప్పులపాలై బిల్డర్లు ప్రాణం › 5వ పేజీలో



## పన్నుల ప్రకారం నిధులు అడగడం అల్పమైన ఆలోచన

- తెలంగాణ వంటి రాష్ట్రాలు ఇలా అడుగుతున్నాయి
- ఇంతకంటే దురదృష్టకరం మరొకటి ఉండదు
- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యలు

› 6

## 15 నిమిషాల ముందే గేట్లు క్లోజ్

- ప్రవేశ పరీక్షల అభ్యర్థులకు సెట్ కమిటీ హెచ్చరిక
- నిమిషం ఆలస్యం నిబంధనకు బదులు కొత్త రూల్
- ఎప్‌సెట్, ఎడ్‌సెట్ సహా అన్ని పరీక్షల్లోనూ అమలు

› 7





